కృషి విజ్ఞాన కేంద్రం బులెటిన్ - 11

# మొక్కజొన్న సాగు పరిజ్ఞానము



వి. మారుతి, పి.ఆర్. రెడ్డి బి.ఎమ్.కె. రెడ్డి, ఆర్.డి.ఆర్. రెడ్డి
ఎమ్.ఎస్. ప్రసాద్, వై.యస్.రామక్రిష్ణ మరియు జి. సుబ్బారెడ్డి

ICAR

కృషి విజ్ఞాన కేంద్రం
కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ
సంతోష్‌నగర్, సైదాబాద్ P.O., హైదరాబాద్ - 500 059.

# కృషి విజ్ఞాన కేంద్రము
# కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ

| క్రమ సంఖ్య | ఉద్యోగస్తుని పేరు | హోదా |
|---|---|---|
| | డా॥ వై.వి.ఆర్.రెడ్డి | కార్యక్రమ అధ్యక్షులు |
| 1. | ఎమ్.ఎస్.ప్రసాద్ | కార్యక్రమ నిర్వాహకులు |
| 2. | ఎ.సామ్రాజ్యం | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (గృహ విజ్ఞానము) |
| 3. | ఆర్. జోసెఫ్ | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (వ్యవసాయ విస్తరణ) |
| 4. | పి.ఆర్. సింగ్ | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (ఉద్యానశాస్త్రం) |
| 5. | పి.కె. మథాడ్ | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (యంత్రాలు మరియు వ్యవసాయ పరికరాలు) |
| 6. | ఆర్.డి.రామిరెడ్డి | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (సస్యరక్షణ) |
| 7. | ఎస్.ఎం. విద్యాశేఖర్ | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (వ్యవసాయ శాస్త్రము) |
| 8. | ఎ. విద్యాధరి | సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ (గృహ విజ్ఞానము) |

కృషి విజ్ఞాన కేంద్రం బులెటిన్-11

# మొక్కజొన్న సాగు పరిజ్ఞానము


వి. మారుతి

పి.ఆర్. రెడ్డి

బి.ఎమ్.కె. రెడ్డి

ఆర్.డి.ఆర్. రెడ్డి

ఎమ్.ఎస్. ప్రసాద్

వై.యస్.రామక్రిష్ణ

జి. సుబ్బారెడ్డి



ICAR

## కృషి విజ్ఞాన కేంద్రం

### కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ

సంతోష్‌నగర్, సైదాబాద్ P.O., హైదరాబాద్ – 500 059.

కూర్పు మరియు సంకలనము : మారుతి, వి., రెడ్డి, పి.ఆర్., రెడ్డి, బి.ఎమ్.కె., రెడ్డి, ఆర్.డి.ఆర్., ప్రసాద్, ఎమ్.ఎస్., రామక్రిష్ణ, వై.యస్., సుబ్బారెడ్డి, జి., 2007. మొక్కజొన్న సాగు పరిజ్ఞానము. (బులెటిన్–11/2007) కృషి విజ్ఞాన కేంద్రం, కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, హైదరాబాద్. 12 పేజీలు.

మార్చి 2007

© సర్వ హక్కులు ప్రచురణ కర్తలవి

ప్రచురణ :

**డా॥ వై.యస్.రామకృష్ణ**
సంచాలకులు
కేంద్రీయ మెట్టవ్యవసాయ పరిశోధన సంస్థ
సంతోష్ నగర్, హైదరాబాద్ – 500 059.
ఫోన్ : 040-2453 0177 (O), 2453 2262 (R)
ఫ్యాక్స్ : 040-2453 1802 / 2453 5336
ఇ–మేయిల్ : root@crida.ernet.in
వెబ్ : http://crida.ernet.in

Printed at : **Sree Ramana Process Pvt. Ltd.,**
S.D. Road, Secunderabad - 500 003. Phone : 040-27811750

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | వివరములు | పేజి నెం. |
| --- | --- | --- |
| 1. | పరిచయము | 5 |
| 2. | మొక్కజొన్న రకములు | 6 |
| 3. | పశువుల మేత మరియు దాణాలో మొక్కజొన్న | 7 |
| 3. | పంటల సరళి | 7 |
| 4. | విత్తనము మరియు అనువైన కాలము | 8 |
| 5. | ఎరువుల వాడకము | 8 |
| 6. | అంతరకృషి | 9 |
| 7. | సస్యరక్షణ | 10 |
| 8. | మేలు రకపు పరికరాలు | 10 |
| 10. | ముగింపు | 11 |
| 11. | ముఖ్య సూచనలు | 12 |

# మొక్కజొన్న సాగు పరిజ్ఞానము

## పరిచయము

పంటలలో కెల్ల అధిక దిగుబడి నిచ్చు పంట మొక్కజొన్న. మనరాష్ట్రంలో మొక్కజొన్న పంటను వర్షాధారముగాను నీటిపారుదల క్రిందను సుమారు 7.21 లక్షల హెక్టార్లలో 24.77 లక్షల టన్నులు పండించబడుతోంది.

ఇది లాభదాయకపు పంట గావున రైతులు మొక్కజొన్న సాగుపై చాలా ఉత్సాహము కనబరుస్తున్నారు.

**వర్షాధార మొక్కజొన్న :** వర్షాధారంగా (ఖరీఫ్‌లో) ఎక్కువగా ఉత్తర తెలంగాణా ప్రాంతములో పండించబడు ముఖ్యమైన పంట. ఈ మధ్య కాలములో మొక్కజొన్న పంట దక్షిణ తెలంగాణా మరియు కోస్తా ప్రాంతములలోకి విస్తరించబడుతోంది. ఇందుకు గల ముఖ్య కారణాలు: మొక్కజొన్న అధిక దిగుబడి నిచ్చుటలో జొన్నకంటే మేలైనది కావడం, చీడ పీడలు ఎక్కువగా ఆశించకపోవడం, కోళ్ళ దాణా పరిశ్రమల నుండి డిమాండు పెరగడం, కోడి గ్రుడ్లలోని పసుపు సొనకు ఆ రంగును ఆపాదించటం మరియు ఈ విషయంలో ఏ ప్రత్యామ్నాయము లేకుండా పోవడం పశువుల పాలలో నాణ్యత పెరుగుదలకు దోహద పడడము. (35-45 శాతము పశువుల దాణాలోకలుపుతున్నారు).

**నీటిపారుదల క్రింద మొక్కజొన్న :** తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చు పంటలలో మొక్కజొన్న రారాజు లాంటిది. దీనితో సరితూగ గల ఏకైక పంట వరి మాత్రమే, కాని వరి, మొక్కజొన్నకు కావలసిన సాగునీటికి మూడింతలు వాడుకుంటుంది. మొక్కజొన్న పంటలో పలు రకాలు ఉన్నాయి. రైతులు తమ నేలరకాలకు మరియు నీటి వసతికి అనుగుణంగా పలు రకాలను (తీపి, పేలాలు, బేబీ, పశుగ్రాసము మొ॥) ఎన్నుకోవచ్చు.

## మొక్కజొన్న రకములు

పెద్ద పట్టణములలో అన్నిరకముల మొక్కజొన్నకు పట్టణమునకు ఎంత దగ్గరవుండునో అన్ని రకములు డిమాండు వున్నది. హోటల్ పరిశ్రమలో తీపి మొక్కజొన్నకు 'సూప్'గా చాలా డిమాండు ఉన్నది. వివిధ రకముల మొక్కజొన్నలను గూర్చి క్రింద తెలియబరచడమైనది.

1. **సింథటిక్స్/కాంపోజిట్‌లు :** ఇవి రైతు ప్రభుత్వ పరిశోధనా సంస్థల నుంచి గాని, విత్తనాభివృద్ధి సంస్థల నుంచి గాని, కొని 4-5 సం॥ల వరకు విత్తనముగా వాడుకొనుటకు వీలుండును. వీటి పంట కాలము 80-95 రోజులు. వీటికి 40-50 క్వింటాళ్ళు హెక్టారుకు దిగుబడినిచ్చే శక్తి వుంది. ఇందులో "హర్ష" అనే కాంపోజిట్ రకం మరియు "వరుణ్" అనే సింథటిక్ రకాలు లభ్యమవుతున్నాయి.

2. **హైబ్రిడ్ రకాలు :** వీటిని రైతులు ప్రతిసారి కొని విత్తుకొనవలసి వుంటుంది, లేనిచో దిగుబడి గణనీయంగా తగ్గుతుంది. డి.హెచ్.యం. 103,. డి.హెచ్.యం. 105 మరియు త్రిశూలతలు 105-120 రోజుల పంటకాలములో 50-70 క్వింటాళ్ళు హెక్టారుకు దిగుబడినిచ్చే వీలుంది. డి.హెచ్.యం. 107 అనే మధ్యకాలిక హైబ్రిడ్ రకము 90-95 రోజుల పంటకాలముతో 50-60 క్వింటాళ్ళ దాకా హెక్టారుకు దిగుబడినిస్తుంది.

3. **తీపిరకాలు :** ఈ రకాలలో చక్కెర శాతం (30% పచ్చి కంకి గింజలలో) అధికముగా ఉండి తినుటకు బాగుంటుంది. "మాధురి" అనే రకం 75-85 రోజుల పంటకాలములో హెక్టారుకు 20-25 క్వింటాళ్ళ దిగుబడినిచ్చును.

4. **పేలాల రకాలు :** గింజలను పేలాలుగా చేసుకునే వీలుంటుంది. ఇందులో "అంబర్ పాప్‌కార్న్" ఒక ముఖ్య రకము. ఇది 25-35 క్వింటాళ్ళ దిగుబడిని 80-90 రోజులకు ఇస్తుంది.

5. **బేబీకార్న్ :** పూత దశ మొదలై గింజ కాక ముందే కోసి కూరగాయ గాను, సలాడ్లగాను హోటల్ పరిశ్రమలో వాడుటకు అనువైనది.

6. **పశువుల మేత రకాలు :** ఈ రకాలను కండె పాల దశ వరకు పచ్చిమేతగా వాడవచ్చు. "ఆఫ్రికన్ టాల్" అనే రకము 130-140 రోజుల పంటకాలములో సుమారు 300-400 క్వింటాళ్ళ పచ్చిమేతను హెక్టారుకు దిగుబడి నివ్వగలదు.

## పశువుల మేత మరియు దాణాలో మొక్కజొన్న

గింజ తీసిన కండెలను దాణాలోకి చేర్చడంలో మొక్కజొన్న అనువైనది. అంతేకాక 50 శాతము అధిక దిగుబడినిస్తుంది. జొన్నలోని పూతదశకు ముందు వున్న "హైడ్రోజన్ సయనైడ్" అనే విష పదార్థము మొక్కజొన్నలో ఉండదు. కనుక మొక్కజొన్నను ఏదశలోనైనా పచ్చిమేతగా వాడే వీలుంది.

ఎండు మొక్కజొన్నలను చిన్న చిన్న ముక్కలుగా చేసి పశువుల మేతగా వాడడం శ్రేయస్కరం.

కోళ్ళ దాణాగా వాడుట వలన పసుపు పచ్చ మొక్కజొన్నలోని "కెరోటీన్' గ్రుడ్డు పసుపు సొన రంగుకు దోహదపడడమే కాక అధిక పౌష్ఠిక విలువలనిచ్చి, ఉత్పాదక ఖర్చు తగ్గించి నాణ్యత లోపం రానీయదు.

**క్రీడా వారి మూడంచెల కోత విధానము :** మొక్కజొన్న పూతదశ పూర్తయిన వెంటనే (మొక్కలు ఆకుపచ్చ రంగు కలిగి ఉన్నప్పుడే) కండెకు మూడించుల పైభాగాన కాండమును కోసి పచ్చిమేతకు వాడే వీలుంది. ఈ పద్ధతి వలన పై భాగాన్ని పచ్చి మేతగా, కండె కోతకు వచ్చిన తర్వాత గింజలను, కండెలను దాణాలోకి వాడే వీలు మరియు కండె దిగువ భాగాన ఉన్న ఎండిన మొక్కను ఎండుమేతగా రైతు పొందగలడు.

## పంటల సరళి

ముఖ్యంగా చిన్న కారు రైతాంగము మొక్కజొన్న పంట విత్తుకున్నప్పుడు అంతర పంటలుగా కంది, పెసలు, అలసంద, వేరుశనగ మరియు గోరుచిక్కుడు వేసికొన్నచో ఇంటి వాడకానికి సరిపోవు పప్పుధాన్యాలు వచ్చే వీలే కాక భూసారము పెరుగుట మరియు నీటి ఎద్దడి పరిస్థితులలో భూమిలోని తేమ శాతము పెంచుటకు దోహద పడును. రెండు మొక్కజొన్న చాళ్ళ మధ్య ఒక చాలు కంది పంటను, 5-7 చాళ్ళు వేరుశనగను, 3-5 చాళ్ళ పెసర వేసినకొనినచో పైన పేర్కొనబడిన లాభాలు రైతు పొందగలడు.

వరుసక్రమ పంటగా ఎక్కువగా పప్పు జాతికి చెందిన పంటలు ముఖ్యముగా వేరుశనగ, రబీలో విత్తుకోవడం వలన తదుపరి వచ్చే ఖరీఫ్ మొక్కజొన్నకు నత్రజని పప్పుజాతికి చెందిన పంటల నుంచి లభ్యమై, రసాయనిక ఎరువుల వాడకం తగ్గి పెట్టుబడి తగ్గుటవలన రాబడి పెరుగుతుంది.

## విత్తనము మరియు అనువైన కాలము

వర్షాధారపు పంటను ఋతుపవనముల రాకతో జూన్ రెండవవారము నుండి జూలై రెండవ వారము వరకు విత్తుకొను అవకాశముంటుంది. ఈ సమయము మించినచో ప్రత్యామ్నాయ పంటయైన ఆముదము విత్తుకోవడం జరుగుతుంది. అదే నీటి వసతి క్రింద అక్టోబర్ రెండవ వారము నుండి నవంబర్ రెండవ వారము వరకు విత్తటం జరుగుతుంది. ఆలస్యమైనచో ఉష్ణోగ్రతలు పెరగడం వలన వాతావరణము అనుకూలంగా ఉండదు.

మేలు రకాలు ఎకరానికి 7 కిలోలు, పాప్ కార్న్ మరియు మాధురి రకాలు 5-6 కిలోల విత్తనం అవసరం. కిలో విత్తనానికి 3 గ్రా. మాంకోజెబ్ వేసి విత్తనశుద్ధి చేసికొని చాలుచాలుకు మధ్య 60-75 సెం.మీ. మరియు మొక్క మొక్కకు మధ్య 20-25 సెం.మీ. ఎడమ ఉండేటట్లు విత్తుకోవాలి.

## ఎరువుల వాడకం

వర్షాధార మొక్కజొన్న ఎకరాకు 30-36 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరము మరియు 16 కిలోల పొటాష్ ఎరువులను వాడవచ్చును. ఇందులో మూడవవంతు నత్రజని, మొత్తం భాస్వరం మరియు పొటాష్‌లను ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. మిగిలిన రెండు వంతుల నత్రజనిని పైపాటుగా వర్షరీతిని బట్టి విత్తిన సుమారు నెల రోజులకు ఒకసారి మరియు పూతదశ మొదలైన సమయములో రెండు దఫాలుగా వేసుకోవాలి. ఇలా పైపాటుగా వేసికొని మట్టిని మొక్క కుదుళ్ళకు ఎగదోయాలి. సూక్ష్మ పోషక మూలకాలు భూమిలో లోపించి వుండిన అవికూడ వేయుట వలన పంట ఉత్పత్తి పెరుగును.

ఒక వేళ పప్పు జాతి పంటలను అంతర పంటలుగా విత్తుకున్నప్పుడు మొక్కజొన్న ఎరువుల మోతాదు అంతయు, అదనంగా 1/8 నుంచి 1/4 వరకు అంతర పంటకు సిఫారసు చేసిన భాస్వరం మరియు పొటాష్ ఎరువులు వేసుకొనవలెను.

మొక్కజొన్న ఆకులు పసుపు పచ్చరంగులోకి మారడం ముఖ్యంగా జింకులోపాన్ని తెలియచేస్తుంది. ఈ లోపం ఎక్కువగా వరి పొలాల్లో మొక్కజొన్నను పండించినపుడు అధికంగా కనపడుతుంది. ఈ లోపం నివారించుటకు ఎకరాకు 20-25 కి.గ్రా. జింక్‌సల్ఫేట్ ఆఖరి దుక్కిలో వేసుకోవడంగాని లేదా పంట పైపాటుగా 2గ్రా.ల జింక్‌సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేసి ఈ లోపాన్ని పోగొట్టవచ్చు.

ఇలా విత్తుకొనబడిన మొక్కజొన్న పంట వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొను అవకాశం ఎక్కువగానే వుంది. దీనిని ఎదుర్కొనుటకు తీసికోవలసిన మెళకువలు.

1. 30 నుంచి 40 రోజుల పంటకు అదనపు అంతరకృషి చేయడం వలన భూమిలోని తేమ త్వరగా ఆవిరి కాదు.
2. ప్రతి 3-4 పంట చాళ్ళకు నాగలితో గొడ్డుచాళ్ళను తీసిన వర్షపు నీరు ఇంకుటకు సహాయ పడిన 5-12 శాతము దాకా దిగుబడి పెరిగే వీలుంది.
3. గట్లమీది ఎరువాకును (గ్లైరిసీడియా) చాళ్ళ మీదుగా పరిచిన, బెట్ట పరిస్థితులలో తేమ ఆవిరి కాకుండా ఉపయోగపడటమే కాక 3 శాతము నత్రజని కలిగిన ఈ ఆకు సేంద్రీయ ఎరువుగా మారుతుంది.
4. నీటి ఎద్దడి సాంద్రతను బట్టి యూరియా 1-2% (10 నుంచి 20 గ్రా॥ల యూరియా ఒక లీటరు నీటిలో కలుపవలెను). పంటపై పిచికారి చేసినచో దిగుబడి తగ్గకుండా నిరోధించ వీలుంటుంది.
5. వర్షాభావ పరిస్థితుల తర్వాత వచ్చిన వర్షాలకు 10 కిలోల నత్రజని (యూరియా రూపంలో 22 కిలోలు) ఎకరానికి పైపాటుగా వేసుకున్నచో 20 శాతము దాకా దిగుబడి తగ్గుట నిరోధించబడుతుంది.

## అంతరకృషి

మొక్కజొన్న పంట ఏక పంటగా విత్తుకున్నప్పుడు ఆట్రజిన్ (ఆట్రటాఫ్) 0.5-1.0 కిలోలు హెక్టారుకు (5-10 మి.లీ) ఒక లీటరు నీటిలో విత్తిన 2-3 రోజులలోపు (మొలకెత్తక ముందే) భూమిపై పిచికారి చేయవలయును. ఈ మందు ప్రభావము దాదాపు ఒక మాసము లేదా అంతరకృషి చేయునంతవరకు ఉండే అవకాశమున్నది.

చాలా వరకు రైతులు పై విధానము అవలంభిస్తున్నారు. కాని వరుసగా మొక్కజొన్న పంటను అదే పొలములో సాగుచేసి కొను వారికి కొన్ని చోట్ల సెటేరియం స్పీషిస్ గడ్డి పెద్ద ప్రతిబంధకం అవుతున్నది. దీని ఆకులపైనున్న ముళ్ళలాంటి వెంట్రుకలతో కలుపు తీయుటకు ప్రతిబంధకమై మళ్ళీ మళ్ళీ వచ్చే అవకాశముంది. అలాగే ఒకవేళ అంతరపంటలైన కంది, గోరుచిక్కుడు వంటి పప్పు జాతి పంటలను విత్తుకున్న ఎడల మొక్కజొన్న (గడ్డి రకము) మరియు పప్పుజాతి పంటకు సరిపోవు కలుపు నివారణకు "అట్రజిన్" (0.25-0.50) + పెండిమెథలిన్/ఫ్లూక్లోరాలిన్ (బేసలిన్) (0.5-0.75 కిలో) హెక్టారుకు ట్యాంక్ మిక్స్ కలుపుకొని పంటపై పిచికారి చేయవచ్చును. నేల స్వభావమును బట్టి ఈ కొలతలు మారుతాయి.

## సస్యరక్షణ

మొక్కజొన్న పంటను ఎక్కువగా చీడపీడలు ఆశించవు. ఒకవేళ కాండం తొలుచు పురుగు ఆశించినట్లైతే "ఎండోసల్ఫాన్" మందును 2 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పంట మీద పిచికారి చేయాలి. పురుగు ఉధృతి తగ్గకపోతే 15 రోజుల వ్యవధిలో మరొకసారి పిచికారి చేయాలి.

ఆకుమాడు తెగులు నివారణకు పూత దశలో 2.5 గ్రా॥ల "మాంకోజెబ్" ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను.

## మేలు రకపు పరికరాలు

తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో విత్తటానికి నాలుగు చాళ్ళ విత్తన పరికరము మరియు ఆరు చాళ్ళ విత్తన పరికరము ఉపయోగకరము. ట్రాక్టరుతో లాగబడే ఈ పరికరముతో రోజుకు 6-7 హెక్టార్లలో విత్తనము మరియు ఎరువు వేయవచ్చు.

**చేతితో కలుపుతీయు పరికరము :** ఈ పరికరముతో రోజుకు 0.14-0.16 హెక్టార్లు కలుపు తీయవచ్చును.

**కండెనుంచి విత్తనము వేరుచేయు పరికరము :** ఇవి రెండు రకాలు. ఒకటి విద్యుత్‌తో (షెల్లర్) పనిచేయునది, రెండవది చేతితో పనిచేయునది.

**పంటకోత ఎనేది మన వాడే రకాన్ని బట్టి ఉంటుంది :**

- తీపి కండే రకము గింజ పాలు పోసుకొను దశలో కోసుకోవాలి.
- పేలాల రకము 30-35 శాతము తేమ ఉన్నప్పుడు కోసుకుంటే పేలాలుగా మారగలుగుతాయి.
- పశువుల మేతగా వాడేటి రకాన్ని 50 శాతము పూతదశలో కోసుకుంటే మంచిది.

**కృషి విజ్ఞాన కేంద్రము వారి ఫ్రంట్‌లైన్ డిమాంస్ట్రేషన్లు :** క్రీడా వారి "కృషి విజ్ఞాన కేంద్రము" రంగారెడ్డి జిల్లా వారు రైతుల పొలాల్లో గత కొద్ది సంవత్సరములుగా చేపట్టిన ఫ్రంట్‌లైన్ డిమాంస్ట్రేషన్‌లో సూచిస్తున్నదేమిటంటే ఎర్రనేలల్లో ఖరీఫ్‌లో పండించిన మొక్కజొన్న దిగుబడి రమారమి 20 నుండి 48 క్వింటాళ్ళు హెక్టారుకు ఉండినది. అదే విధముగా నల్ల రేగడి నేలల్లో పండించిన ఖరీఫ్ మొక్కజొన్న 38-50 క్వింటాళ్ళు హెక్టారుకు దిగుబడులు ఇచ్చినది. ఇదే విధముగా రబీలో పండించిన ఆరుతడి మొక్కజొన్న సుమారు 60 నుంచి 65 క్వింటాళ్ళ దాకా హెక్టారుకు దిగుబడినిచ్చింది.

నల్లనేలల్లో పండించిన మొక్కజొన్నలో వివిధ భూసార నీటి వనరుల పరిరక్షణకు వెడల్పాటి బెడ్ మరియు కాలువ పద్ధతి, ఎత్తైన గట్లు మరియు మట్టిని మొక్కకుదుళ్ళకు ఎగదోయడం, రైతు పద్ధతి (సాధారణంగా విత్తుకోవడం) వివిధ పద్ధతులు చేయడం జరిగింది. ఇందులో వెడల్పాటి బెడ్ మరియు కాలువ లాంటిది చేయడంతో మొక్కజొన్న పంట దిగుబడి సుమారు 14 శాతము దాకా పెంచబడినది.

## ముగింపు

ప్రతి సంవత్సరము ఋతుపవనముల వలన అనిశ్చిత వర్షరీతి, భూగర్భజలాలు అడుగంటడం సూచించునది ఏమిటంటే వర్షరీతిని బట్టి పంటలను ఎన్నుకోవడం చేయాలని, ఇందులో ముఖ్యమైనది తక్కువ నీటితో ఎక్కువ డిమాండ్ మరియు అధిక దిగుబడినిచ్చు మొక్కజొన్న పంట. అంటే భూగర్భజలాలను పూర్తిగా వరికి మాత్రమే కాకుండా కొంతవరకు ఆరుతడి పంటలగు మొక్కజొన్నకు వాడుకోవడం.

పై విధముగా సూచించునట్లు అదిక దిగుబడులకు నాణ్యతగల కంపెనీల నుండి మేలు రకాలు కొనిగోలుచేసి, విత్తనశుద్ధి చేసి, సరియైన పంట సాంద్రతతో (హెక్టారుకు 65,000 మొక్కల వరకు), రసాయనిక ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు వాడుట వలన భూమిలోని తేమ కాపాడబడి నీటి ఎద్దడిని తట్టుకొని, భూసారాభివృద్ధికి తోడ్పడును. వర్షాధార మొక్కజొన్నలో యూరియాను మూడు దఫాలు పైపాటుగా వేసుకోవడం శ్రేయస్కరం. మేలురకమైన పరికరాలు వాడినచో తగు సమయములో యాజమాన్య పద్ధతులు నిర్వర్తించబడును. ఈ మెళకువలతో పాటు సమగ్ర సస్యరక్షణ మరియు సమగ్ర పోషక యాజమాన్యము పాటించి రైతులు అధిక దిగుబడులు పొందవచ్చు.

## ముఖ్య సూచనలు

- మురుగు నీరు నిలిచే నేలల్లో, ఆమ్ల, క్షార, చౌడు, నేలల్లో పంటను సాగు చేయరాదు.
- పొలాన్ని లోతుగా దున్నాలి.
- ఎఫ్-2 విత్తనాలు వాడకూడదు.
- విత్తనాలు లోతులో విత్తుకోరాదు
- ప్రధాన పంట ఐన మొక్కజొన్న మొక్కల సాంద్రత ఎట్టి పరిస్థితుల్లోనూ, 5-6 మొక్కలు ఒక చదరపు మీటరుకు తగ్గరాదు.
- ధాన్యపు పంటలలో పప్పు జాతి పంటలను అంతర పంటగా సాగుచేసినప్పుడు ధాన్యపు పంటకు సిఫారసు చేసిన నత్రజని మోతాదు వేస్తే అంతర పంటకు సరిపోతుంది.
- భాస్వరం, పొటాష్ ఎరువులైతే 1/8 నుంచి 1/4వ వంతు అంతర పంటకు సిఫారసు చేన మోతాదులోంచి వేయాలి.
- పంట సున్నిత దశలో అంటే చిరుపొట్ట, పూతదశలో, గింజలు పాలుపోసుకొనే దశల్లో నీటి ఎద్దడి రానీయకూడదు.
- మొక్కజొన్నను రబీలో ఆరుతడి పంటగా పండించవచ్చు.
- ముఖ్యంగా దక్షిణ భారతదేశములో తెల్లమొక్కజొన్న కంటే పసుపుపచ్చ మొక్కజొన్నను పండించడం లాభదాయకం. ఇది కోళ్ళదాణాగాను, తినటానికి కూడా పనికివస్తుంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి :

**కృషి విజ్ఞాన కేంద్రము**

హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా. ఫోన్ : 040-24200732

**కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ**

సంతోష్‌నగర్, సైదాబాద్ P.O., హైదరాబాదు - 500 059. ఫోన్ : 040-24530161, 24530177